APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



సింగరేణికి సంతోషం : జీఎం దేవేందర్ 2లో



మతతత్వ రాజకీయాలు ప్రాబల్యం ఎక్కువైంది 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 22-01-2025 | సంపుటి : 15 | సంచిక : 189 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




## బీఆర్ఎస్ కీలక నిర్ణయం

- నగర మేయర్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం
- ఎమ్మెల్యే తలసాని నివాసంలో కార్పొరేటర్ల భేటీ
- హాజరైన నగర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో నగర ఎమ్మెల్యేలు దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చర్చించారు. ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది.
2020, డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మిని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

మిగతా 2వ పేజీలో...




## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి

మిగతా 2వ పేజీలో...

# ఇలాగైతే విధులు కష్టం

- సెలవులు పెట్టే ఆలోచనలో పంచాయతీ కార్యదర్శులు!
- గ్రామాలకు వెళ్లాలంటే దాడులు చేస్తారని ఆందోళన
- నగరాలు, పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో రాజకీయ ఒత్తిళ్లు
- లగచర్ల ఘటనతో అధికారుల్లో భయం భయం.
- పథకాల అమలుకు డెడ్ లైన్, ఉన్నతాధికారుల ఒత్తిడి
- హిందుస్తాన్ టైమ్స్ పత్రిక సర్వేలో తెల్సిన అనేక అంశాలు
- ఉద్యోగం మానేసి ఇంట్లోఉంటడం మేలనిపిస్తుంది మహిళా కార్యదర్శి



**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం4 కీలక పథకాలకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి గ్రామ సభలు నిర్వహిస్తోంది. అర్హులను గుర్తించే పనిలో పడింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో అధికారులు ప్రకటిస్తున్నారు.

**గ్రామాలకు వెళ్లాలంటే దాడులు చేస్తారని ఆందోళన**
అయితే ఈ కీలక ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ముఖ్యం. కానీ వారు ప్రస్తుతం గ్రామాలకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ప్రజలు దాడులు చేస్తారని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పని ఒత్తిడి పెరుగుతోందని వాపోతున్నారు. ప్రస్తుతం ప్రతీ మండలంలో ఖాళీలు ఉన్నాయి. ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీలకు ఇన్‌ఛార్జిలను నియమించి పనులు చేస్తున్నారు. దీంతో ఒత్తిడి పెరుగుతోందని అంటున్నారు.


**నగరాలు, పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో రాజకీయ ఒత్తిళ్లు**
నగరాలు, పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో పరిస్థితి వేరేలా ఉంటుంది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు వారికి రాకపోతే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్లలేక గ్రామాలకు వచ్చే పంచాయతీ కార్యదర్శులను నిలదిస్తున్నారు. ప్రస్తుతం ఉన్నవారిలో చాలామంది కొత్తవారు కావడంతో పరిస్థితులను ఎదుర్కోలేక భయపడుతున్నారు.

**లగచర్ల ఘటనతో అధికారుల్లో భయం భయం.**
ఉదాహరణకు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించింది. ఒక గ్రామంలో 40 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం ఏడుగురి పేర్లు మాత్రమే జాబితాలో ఉన్నాయి. దీంతో గ్రామాలకు వెళ్తే పేర్లు లేనివారు ప్రశ్నిస్తున్నారు. దీంతో ఇటీవల లగచర్లలో జరిగిన అధికారులపై దాడి ఘటనను గుర్తుచేసుకొని పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు వెళ్లడం లేదు.

**పథకాల అమలుకు డెడ్ లైన్**
కీలక పథకాల అమలుకు సంబంధించి ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. దీంతో కలక్టర్లు ఎంపీడీవోలపై ఒత్తిడి పెంచుతున్నారు. వారు పంచాయతీ కార్యదర్శులను పరుగులు పెట్టిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంది. దీంతో అటు

మిగతా 2వ పేజీలో...

## ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో? ఇప్పటికైనా అర్థమైందా?



- కాంగ్రెస్ ప్రజాపాలనపై హరీశ్‌రావు సీరియస్!
- ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకం
- పోలీసు పహారా నడుమ గ్రామసభల నిర్వహణా?
- తూతూమంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా?
- ఎన్నికల ముందు హామీలిస్తరా? అధికారంలోకొచ్చాక ఎగ్గొడుతరా?
- మీది ప్రజాపాలన కాదు, ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన

- 2లో...

## సభా గౌరవం పెంచేలా చూడాలి

- అవసరమైతే ప్రవర్తనా నియమావళి నిర్దేశించాలి
- లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా పిలుపు

**పాట్నా- నీలగిరివార్త :**
శాసనసభల గౌరవం పరిరక్షణ నిమిత్తం రాజకీయ పార్టీలు తమ శాసనకర్తలకు ఒక ప్రవర్తన నియమావళిని నిర్దేశించాలని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా పిలుపు ఇచ్చారు. పాట్నాలో 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌లో మంగళవారం ఓమ్ బిర్లా ప్రసంగిస్తూ, రెండు రోజుల సంప్రదింపుల అనంతరం చర్చకు ప్రధాన కేంద్రంగా శాసనసభలను చేయాలని సభాపతులు తీర్మానించారని తెలియజేశారు. 'శాసనసభల గౌరవం పరిరక్షణలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి. రాజకీయ పార్టీలు తమ శాసనకర్తల కోసం ప్రవర్తన నియమావళిని రూపొందించినపప్పుడే ఇది సాధ్యం అవుతుంది' అని బిర్లా స్పష్టం చేశారు. పలు శాసనసభలలో పదే పదే అంతరాయాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో




ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ వినియోగం ద్వారా శాసనసభల పని తీరులో మరింత సామర్థ్యాన్ని తీసుకురావలని కూడా సభాపతులు తీర్మానించినట్లు లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. 1947 నుంచి ఇప్పటి వరకు జరిగిన పార్లమెంటరీ చర్చలను రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో గుర్తించిన 22 భాషల్లో పార్లమెంట్ త్వరలో అందుబాటులోకి తీసుకురాగలదని బిర్లా ప్రకటించారు. శాసనసభలు కూడా 1947 నుంచి జరిగిన చర్చలను హిందీ,

మిగతా 2వ పేజీలో...



## డెహ్రాడూన్ పర్యటనలో పద్మారావుకు గుండెపోటు

**స్టంట్ వేసిన డాక్టర్లు..ప్రమాదం లేదని ప్రకటన**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు వైద్యులు చికిత్స చేసి స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం

మిగతా 2వ పేజీలో...



## మున్సిపల్ కార్యాలయం ముట్టడి.

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అరెస్ట్
- కమీషనర్ చాంబర్ లో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
- భూపాల్‌రెడ్డితో సహా పలువురు నేతలు కార్యకర్తల అరెస్టు
- పోలీసులతో పెనుగులాటలో కంచర్ల భూపాల్ రెడ్డి అస్వస్థత

- 2లో...

# గ్రామసభల్లో ప్రజల తిరుగుబాటు

- ఆరు గ్యారెంటీల అమలు ఏమైంది?
- అధికారులు,కాంగ్రెస్ నేతలపై ప్రశ్నల వర్షం కురిపించిన ప్రజానీకం?
- ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల ఎంపిక పై ప్రజల ఆగ్రహం?
- అనేక జిల్లాలలో గ్రామసభల్లో గందరగోళం?



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ప్రతిష్టాత్మకంగా అందజేయాలని అనుకున్న4 పథకాలకు సంబంధించి గ్రామ,వార్డు సభలు నిర్వహించి అందులో అర్హులను ఎంపిక చేయాలని భావించిన విశయం తెలిసింది. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు అధికారులు, కాంగ్రెస్ నేతల సమక్షంలో ప్రారంభం అయ్యాయి.
కాగా, లబ్దిదారుల్లో తమ పేర్లు రాలేదని చాలా చోట్ల ప్రజలు ఎదురు తిరుగుతున్న పరిస్థితి.మంచిర్యాల జిల్లాలోని భీమారం మండలం పొలంపెల్లి గ్రామసభలో గందరగోళం నెలకొంది.మొదటి విడత రేషన్ కార్డుల లిస్టులో తమ పేర్లు రాలేదని, గ్రామ సభను రద్దుచేసి మళ్ళీ గ్రామంలో సర్వే చేపట్టి అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలని గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ లో ప్రజల ఆందోళనకు దిగారు. రేషన్ కార్డుల జాబితాలో తమ పేరు లేదని, తమకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఆందోళన చేపట్టారు. ఇక నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఏడ్ బిడ్ గ్రామంలో గ్రామ సభలో అధికారులను,కాంగ్రెస్ నేతలను ఆరు గ్యారెంటీలు, తులం బంగారం ఏమైందని గ్రామస్తులు నిలదీశారు. జనగామ జిల్లా

మిగతా 2వ పేజీలో...



## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

- కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
- రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
- సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్

- 2లో...



## సింగరేణికి సంతోషం : జీఎం దేవేందర్

**నీలగిరి వార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అసన్ సోల్ లోని రవీంద్ర భవన్ వేదికగా గత వారం డైరెక్టర్ డాక్టర్ వినయ్ రంజాన్ ముఖ్య అతిథిగా ప్రారంభించిన కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో ఆర్కెస్ట్రా విభాగంలో మందమర్రి సింగరేణి కళాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్న సందర్భంగా మంగళవారం ఏరియా జి.ఎం జి.దేవేందర్ కళాకారులను అభినందించారు. కోల్ ఇండియా స్థాయిలో ప్రతిభ చాటడం సింగరేణికి ఆనందం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మే-నేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్కెస్ట్రా టీం కెప్టెన్ డేవిడ్ సన్, హేమంత్, ప్రభాకర్, సుదర్శన్, రాజేశ్వరరావు, అనిల్, సురేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయం ముట్టడి.

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అరెస్ట్
- కమీషనర్ చాంబర్ లో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
- భూపాల్‌రెడ్డితో సహా పలువురు నేతలు కార్యకర్తల అరెస్టు
- పోలీసులతో పెనుగులాటలో కంచర్ల భూపాల్ రెడ్డి అస్వస్థత
- కాంగ్రెస్ నాయకులు చెబితే అరెస్టు చేస్తారా? బీఆర్ఎస్ ప్రశ్న?

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
నల్లగొండ మున్సిపల్ కార్యాలయం వద్దమంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలనుమునిసిపల్ సిబ్బంది తొలగించడాన్ని ప్రశ్నించేందుకు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డినేతృత్వంలోపలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కమీషనర్ లేకపోవడంతో భూపాల్ రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు బైఠాయించారు. బైఠాయించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

**భూపాల్‌రెడ్డితో సహా పలువురు నేతలు కార్యకర్తల అరెస్టు**
మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న పోలీసులు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని బీఆర్ఎస్ నేతలను కోరారు.కమీషనర్ వచ్చేంతవరకూ తాము కదిలేదీ లేదని భూపాల్ రెడ్డి తెగేసి చెప్పారు.దీంతో బైఠాయించిన కార్యాకర్తల్నిబలవంతంగా బయటికి లాక్కెళ్లారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆదేశాలతో తమను ఎలా అరెస్టు చేస్తారంటూ? కంచర్ల భూపాల్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులతో జరిగిన పెనుగులాటలో కంచర్ల భూపాల్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు.పోలీసులు బలవంతం గా ఆయనను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆయన అరెస్టును అడ్డుకునేందుకు యత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని వారికి తొత్తుల్లా వ్యవహరించవద్దని భూపాల్ రెడ్డి నినాదాలు చేశారు.

## సభా గౌరవం పెంచేలా చూడాలి

మొదటిపేజీ తరువాయి..
ఇంగ్లీష్ భాషల్లో లభ్యమయ్యేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఇందు కోసం పార్లమెంటరీ సెక్రటేరియల్ నుంచి సాంకేతిక సహాయం అందజేయగలమని ఆయన హామీ ఇచ్చారు. అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌క బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ శాసన మండలి చైర్మన్ అవధేశ్ నారాయణ్ సింగ్ ప్రభృతులు హాజరయ్యారు.

## పద్మారావుకు గుండెపోటు

మొదటిపేజీ తరువాయి..
నిలకడగా ఉందని.. ఎలాంటి ప్రాణప్రాయం లేదని డాక్టర్లు తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన హైద్రాబాద్‌కు రానున్నారు. తమ అభిమాన నేతకు గుండె పోటు వచ్చిందని తెలియడంతో పద్మారావు గౌడ్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురి అయ్యారు. పద్మారావు గౌడ్ ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని తెలపడంతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండె పోటుకు గురయ్యారని తెలియడంతో బీఆర్ఎస్ నేతలు ఆయన ఇంటికి తరలి వెళ్తున్నారు. పద్మారావు గౌడ్ హెల్త్ కండిషన్?పై బీఆర్ఎస్ అధిష్టానం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామసభల్లో ప్రజల తిరుగుబాటు

మొదటిపేజీ తరువాయి..
పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లిలోని గ్రామసభలో ఆరు గ్యారెంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై ప్రజలు ప్రశ్నించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజల ఆందోళనకు దిగారు. రేషన్ కార్డుల జాబితాలో తమ పేరు లేదని, తమకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఆందోళన చేపట్టారు. ఇక నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఏడ్ బిడ్ గ్రామంలో గ్రామ సభలో అధికారులను,కాంగ్రెస్ నేతలను ఆరు గ్యారెంటీలు, తులం బంగారం ఏమైందని గ్రామస్తులు నిలదీశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి లో ఆరు గ్యారెంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై ప్రజలు ప్రశ్నించారు.

# మతతత్వ రాజకీయాలు ప్రాబల్యం ఎక్కువైంది






- డాక్టర్ కె. బాబురావు విశ్రాంత ఐపీఎస్
- మనం ఒకే కొమ్మకు పూసిన పూవులం : డా.పులుగుజ్జు సురేష్
- సమాజ స్థాపనే రాజ్యాంగ నిర్మాత ధ్యేయం : పాస్టర్ క్రిస్టఫర్ డేవిడ్ సిఆర్ఐఐ రాష్ట్ర అధ్యక్షులు
- ఎన్డీఏతో ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారింది : ప్రొఫెసర్ జేజే థామస్

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త:**
మంగళవారం నాడు మహబూబాబాద్ లోని యేసు క్రీస్తు ప్రార్థన మందిరంలో, సిఆర్ఐఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ క్రిస్టఫర్ డేవిడ్ ఆధ్వర్యంలో జరిగిన పాస్టర్లు లీడర్ల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె. బాబురావు (విశ్రాంత అదనపు డీజీపీ, సి.ఆర్.ఐ.ఐ జాతీయ అధ్యక్షులు)హాజరయ్యారు. భారతదేశంలో మత ప్రమేయం లేని రాజ్యం ఉండాలని అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ నిర్మాతలు భావించారు.అందుకే ప్రజలు భిన్న మత విశ్వాసాల పట్ల పరస్పర గౌరవంతో,సామరస్యంగా,సోదర భావంతో జీవించాలి అనే లౌకిక ప్రజాస్వామిక విలువలను రాజ్యాంగంలో పొందుపరిచిన్నట్లుగా సి ఆర్ ఐ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ " క్రిస్టఫర్ డేవిడ్ " పేర్కొన్నారు.పాస్టర్లు లీడర్ల సమావేశం సభాధ్యక్షులుగా పాస్టర్ " క్రిస్టఫర్ డేవిడ్ " బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ముఖ్య అతిధులలో ఒకరైన విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ " కె. బాబురావు "సభలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులను మత మార్పిడి వాదులుగా చిత్రీకరించి,వారి పై దాడులు చేయడం భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని, ఇది ఆర్టికల్ 21కు పూర్తిగా వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ హామీ ఇచ్చిన దేశంలో,మత మార్పిడి నిరోధక చట్టాల అమలుకు నైతికత లేదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి బిర్సా ముండా జాతీయ అవార్డు గ్రహీత,ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ " పులుగుజ్జు సురేష్ " మాట్లాడుతూ చర్చిలు కూల్చడం,క్రైస్తవులను భయపెట్టడం,హింసించడం వంటి ఘటనలు సమాజంలో అనిశ్చితిని సృష్టిస్తున్నాయని,ఇది ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిందని అన్నారు.మనం ఒకే కొమ్మకు పూసిన పూవులం అంటూ ఆయన ఉద్వేగ భరితంగా ప్రసంగించడం జరిగింది.అలాగే దళితులకు మత స్వేచ్ఛను నిరాకరించిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయడానికి పోరాడాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.చివరగా మరో అతిథి " ప్రొఫెసర్ జేజే థామస్ " మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసిన ఆయన, క్రీస్తును నమ్మిన దళితుల పై అనేక వివక్షలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత మార్పిడి నిరోధక చట్టాల వెనుక వర్ణధర్మం అమలుకై జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.పిలుపునిచ్చారు. చివరగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు " మంద క్రిస్టఫర్ షరోన్ " మాట్లాడుతూ న్యాయపరమైన చర్యల కోసం గ్రామీణ స్థాయి నుంచి ఉద్యమ నిర్మాణం ప్రారంభమైందని, సుప్రీం కోర్టులో వ్యాజ్యమాడాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దళితుల మత స్వేచ్ఛపై నియమించిన జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ కు విస్తృతంగా విజ్ఞాపన పత్రాలు సమర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ కార్యదర్శి ఫ్రాంక్లిన్ సుధాకర్ ,మరియు రాష్ట్ర అధ్యక్షులు రివారెండ్ పాస్టర్ క్రిస్టఫర్ డేవిడ్ అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది.జిల్లా అధ్యక్షులుగా మంద క్రిస్టఫర్ షరోన్,ఉపాధ్యక్షులుగా రాజశేఖర్,జనరల్ సెక్రటరీ సి హెచ్ కరుణాకర్,సహాయ కార్యకార్యదర్శులుగా స్టీవెన్, పృథ్వీరాజ్,ప్రేమ్ సాగర్ తదితరులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# బీఆర్ఎస్ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..
జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లోభాగంగా బీఆర్ఎస్ లోని పలువురు ఎమ్మెల్యే ల తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు. లా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మి రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మీపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీ కాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సి ల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యం లో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది. రోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరిం ది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నా యి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఇంకోవైపు సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరిసమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్క లేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్ధమవుతోన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బడ్జెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది.

## ఇలాగైతే విధులు కష్టం

మొదటిపేజీ తరువాయి..
ఉన్నతాధికారులు, ఇటు స్థానిక నాయకుల నుంచి ఒత్తిడి పెరిగింది. మరోవైపు పథకాలు అందని వారినుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇన్ని సమస్యల మధ్య ఉద్యోగం చేయడం కంటే మానేయడం ఉత్తమం అనే అభిప్రాయాలను పంచాయతీ కార్యదర్శులు వ్యక్తం చేస్తున్నారు.

**హిందుస్తాన్ టైమ్స్ పత్రిక సర్వేలో తెల్సిన అనేక అంశాలు**
గ్రామసభల నేపథ్యంలో హిందుస్తాన్ టైమ్స్ తెలుగు పత్రిక క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లింది. గ్రామ, వార్డు సభలు ప్రారంభం కాగానే గొడవలు స్టార్ట్ అయ్యాయి. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం తిట్టుకున్నారు. పలుచోట్ల ఘర్షణలు జరిగాయి. మరికొన్నిచోట్ల అధికారులను ప్రజలు నిలదీశారు. తమపేర్లు జాబితాలో ఎందుకు లేవని గట్టిగా ప్రశ్నించారు. దీంతో గ్రామసభలకు వచ్చిన అధికారులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఉద్యోగం మానేసి ఇంట్లోఉంటడం మేలనిపిస్తుంది మహిళా కార్యదర్శి హిందుస్తాన్ టైమ్స్ తెలుగుతో ఓ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మేం చేసే పని చేస్తున్నాం. అందరి పేర్లు ఎందుకు రాలేదంటే మాకెలా తెలుస్తుంది. గ్రామాల్లో ప్రజల మెప్పుకోసం రాజకీయ పార్టీల నాయకులు మమ్మల్ని తిడుతున్నారు. మరికొందరు తమపై దాడిచేయాలని ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా గ్రామం కాకుండా ఇంకో గ్రామం బాధ్యతలు నాకే అప్పగించారు. పని ఒత్తిడి తీవ్రంగా ఉంది. పైగా బెదిరింపులు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం కంటే ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉంటడం మేలు అనిపిస్తుంది అని మహిళా పంచాయతీ కార్యదర్శి వాపోయారు.

## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

మొదటిపేజీ తరువాయి..





శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో? ఇప్పటికైనా అర్థమైందా?

- కాంగ్రెస్ ప్రజాపాలనపై హరీశ్‌రావు సీరియస్!
- ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకం
- ఇందిరమ్మరాజ్యంలో పోలీసుపహారా నడుమ గ్రామసభల నిర్వహణా?
- గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా?
- ఎన్నికల ముందు హామీలిస్తరా? అధికారంలోకొచ్చాకఎగ్గొడుతరా?
- మీది ప్రజాపాలన కాదు, ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీసోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో?ఇప్పటికైనా అర్థమైందా?అని ప్రశ్నించారు.



ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అనిఅర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరుపట్టించుకోవా లని ప్రశ్నించారు.

**పోలీసు పహారా నడుమ గ్రామసభల నిర్వహణా?**
ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామసభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్త లకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాం టపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్న ట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.

**ఎన్నికల ముందు హామీలిస్తరా? అధికారంలోకొచ్చాకఎగ్గొడుతరా?**
ఎన్నికల ముందు హామీలిస్తం అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపా-ఠం చెబుతారని కాంగ్రెస్‌నుహరీశ్‌రావు హెచ్చరించారు.రు-ణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా! ఆరు గ్యారెంటీలు అమలు దగా! రు-ణమాఫీ చేయడం దగా! పంట బోనస్ ఇవ్వడం దగా! రైతు భరోసా అమలు దగా రేషన్ కార్డుల జారీ దగా! ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస-్తన్న ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త





## కటకానిపల్లె గ్రామంలో పశు వైద్య శిబిరం





**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 21.**

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, కటకా నీ పల్లె గ్రామంలో పెద్దదోర్నాల పశు వైద్యాధికారి జై.అరుణకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పశు వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద దోర్నాల పశువైద్యాధికారి జే. అరుణకుమార్ మాట్లాడుతూ దూడలకు, పశువులకు, గొర్రెలు, మేకలకు, నట్టల నివారణ మందులు, పంపిణీ చేశామన్నారు. పశువుల లో గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేశామన్నారు. 34 గేదలు, 24 ఎద్దులు,20 గేదె దూడలు,1000 గొర్రెలు,800 మేకల కు చికిత్సలు చేశామన్నారు. పసుపు పోషణ, పశువుల యజమాన్యం గురించి రైతుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారా వే ట్, డి. రెడ్డి బాబు నాయక్, పశు వైద్య సిబ్బంది, జి. రమణారెడ్డి, వై. సాయికుమార్, షేక్. యాసిన్, ఎం. నాగేశ్వరరావు, రైతులు, పశువుల, యజమాన్యం. తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సెగ్గం శ్రీనివాస్ శుభాకాంక్షలు

### దోర్నాల బిజెపి అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 21.**

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, భారతీయ జనతా పార్టీ, ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సగ్గం శ్రీనివాస్‌కు, పెద్దదోర్నాల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సురవరం. గండి వీరారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. గండి వీరారెడ్డి మాట్లాడుతూ సగ్గం శ్రీనివాస్ ఇంకా మరెన్నో ఉన్నత పదవులు ఆదిరోహించాలని, మనస్ఫూర్తిగా. తెలియ జేశారు. బిజెపిని అన్ని విధాల నడిపించాలని అన్నారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర కోట, కటకానిపల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 21.**

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, రామచంద్ర కోట, కటకానిపల్లె గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి, డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగు చేసిన మినుము, మిరప, పంటలను పరిశీలించామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ఈ పంట నమోదు, ఫార్మర్ రిజిస్టర్, పీఎం కిసాన్, పాస్ ఆఫ్ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.చైతన్యకుమార్, వీ.హెచ్.ఏ. శ్వేత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ మరణంతో అనాధలుగా మారిన పిల్లలు



**ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (21 జనవరి)**

ఎమ్మిగనూరు మండలంలోని సోగనూరు గ్రామానికి చెందిన ఎస్.ముక్కరన్నకుమారుడు సప్పోగు నారాయణ పొలం పనుల నిమిత్తం పనిచేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో సోగనూరు పరిధిలోని భీమిరెడ్డి పొలం దగ్గర రెండు కుక్కలు గొడవ పడుతూ బైకుకు అడ్డు రావడం వల్ల వాటిని తప్పించబోయి బైకు అదుపుతప్పి కిందపడటం జరిగింది. భార్యకు ఫోన్ చేసి పిలవగా హుటా హుటిగా భార్య బుజ్జమ్మతోపాటు వారి మరిది రవికుమార్ బంధువు పాలరాజు ఎమ్మినూరులోని ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగా వైద్యులు చనిపోయాడాని నిర్ధారించడం జరిగింది. కావున కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో అనాధలుగా మారిన భార్య మరియు పిల్లలు...

# ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేత ఫలక్‌నుమా (హైదరాబాద్) జట్టు

- రన్నర్‌గా నిలిచిన వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు
- బహుమతులను అందజేసిన తహసీల్దార్, టీడీపీ నాయకులు, ఆర్గనైజర్లు
- ముగిసిన బీవీ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్





**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (21 జనవరి)**

ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా గత 7 రోజులుగా నిర్వహిస్తున్న మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేతగా ఫలక్‌నుమా (హైదరాబాద్) జట్టు నిలిచింది. ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్ వాల్మీకి రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఫైనల్ లో వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు వర్సెస్ ఫలక్‌నుమా (హైదరాబాద్) జట్లు తలపడ్డాయి ఇందులో ఫలక్‌నుమా విజయం సాధించింది, రన్నర్ జట్టుగా వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్ ఇరు జట్ల మధ్య హెూరాహెూరీగా కొనసాగింది. ఫలక్‌నుమా (హైదరాబాద్) జట్టు 4-2 పెనాల్టీలో ఎమ్మిగనూరు జట్టుపై విజయం సాధించింది. మొదటి బహుమతి రూ. 150000/- ఫలక్‌నుమా దక్కింది. రెండో బహుమతి రూ.100000/- వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టుకు దక్కింది. 3వ బహుమతి రూ. 50000/- గోల్డెన్ హైదరాబాద్ జట్టుకు దక్కింది. 4వ బహుమతి రూ. 25 వేలు చైతన్య ఎఫ్సి జట్టుకు దక్కింది. ఇందులో టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్ గా సమీర్ (హైదరాబాద్), బెస్ట్ టీమ్ గా ఎమ్మిగనూరు బీ-టీం జట్టు, బెస్ట్ గోల్ కీపర్ గా రాము (ఎమ్మిగనూరు), టాప్ స్కోరర్ 8 గోల్స్ కొట్టిన హైదరాబాద్ జట్టుకు చెందిన గణపతి నిలిచాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫని, విద్యుత్ డిఈ నాగేంద్రప్రసాద్, హెచ్ఎం కృష్ణమూర్తి, గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపల్ వనిజరాని, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు రామదాస్ గౌడ్, మహేంద్ర, భాస్కర్, బందెనవాజ్ ఇషాక్, అమాన్, నరసింహ దామా, శివకుమార్, సలీం తదితరులు వీరందరికీ బహుమతులు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు శ్రీ నిలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ క్రీడల్లో రాష్ట్ర అంతర్ రాష్ట్రం నుంచి క్రీడాకారులు పాల్గొనడం ఎంత సంతోషకరంగా ఉందన్నారు. ఎమ్మిగనూరులో జరిగిన క్రీడలో రాయలసీమ ప్రాంతంలో ఎక్కడ జరగవని, ఒక పండుగ వాతావరణంలో క్రీడలు ఏర్పాటు చేయడం, వారిని ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపోటములు సమానంగా స్వీకరించి ముందుకు వెళ్లాలని సూచించారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా నిలుస్తుందన్నారు. 7 రోజుల నుండి ఫుట్‌బాల్ బీవీ టోర్నమెంట్ ఆర్గనైజర్లకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ సీనియర్ ప్లేయర్, కోచర్ మాబు సాహెబ్, సీనియర్ ఆటగాళ్లు భరత్ అడిషనల్ ఎస్పీ, ఈరన్న, హనీఫ్, నరసింహారాజు, శ్రీనివాసులు, ఉప్పర నాగరాజు, నాగేంద్ర కుమార్, మాజీ బిఎస్ఎఫ్ సత్య, బీవీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు వాల్మీకి రామకృష్ణ నాయుడు, కామర్తి మహేష్, నాగూర్ భాష, ఎన్.బి.కె ఈరన్న, స్పోర్ట్స్ చైర్మన్ గట్టు అల్తాఫ్, మన్సూర్ బాషా, జిలాని బాషా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చేరుకోవాలి

- పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు
- లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షుని అభినందించిన గంప నాగేశ్వరరావు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండవ రోజు డిగ్రీ,పీజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో వక్తలు గంప నాగేశ్వరరావు ,ప్రదీప్,శ్రీపాదరావు, బాలలత,వేణుకళ్యాణ్ లు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి సిద్ధపడాలని కష్టాలతోనే ప్రతి ఒక్కరి జీవితం ప్రారంభమవుతుందని ఆ కష్టాలను తొలగించుకోవడానికి గల మార్గాలను అన్వేషించుకోవాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారానే వ్యక్తులు విజయ అవకాశాలను పొందుతారని దానికి సరైన ప్రణాళిక, క్రమశిక్షణ మార్గదర్శకత్వం అవసరమని విద్యార్థులకు సూచించడం జరిగింది.

విద్యా విధానంలో మార్పులు రావలసిన అవసరం ఉందని జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు చిలువేరి మారుతిని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు అభినందించడం జరిగింది.

తెలంగాణ నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎస్పీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు,ఎక్కడైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే నార్కోటెక్స్ డిపార్ట్మెంట్ ను సంప్రదించాలని తప్పుడు మార్గంలో వెళ్లే వారికి చట్ట ప్రకారం శిక్షలు తప్పవని అన్నారు.

ఈ కార్యక్రమంలోప్రోగ్రాం చైర్మన్,కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్ లయన్ కైలాస్ భూపేష్,రీజియన్ చైర్మన్ విజయానంద్, ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్,లయన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి,క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, సాందీపని విద్యాసంస్థల డైరెక్టర్లు హరిస్మర్ రెడ్డి,బాలాజీ సదాశివరెడ్డి, సత్యనారాయణ, నవీన్,లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు పాల్గొనడం జరిగింది.

# పిక్నిక్ స్పాట్‌గా దేవరకొండ ఖిల్లా దుర్గం

- యూత్‌ను ఆకర్షిస్తున్న కొండలు గుట్టలు ప్రదేశాలు
- తెల్లవారుజామున పొగ మంచుతో కాశ్మీరాన్ని తలపిస్తున్న ఖిల్లా దుర్గం
- యువత ఉదయం ఐదు గంటలకు ఖిల్లా దుర్గాన్ని సందర్శిస్తూ ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తున్నారు
- ప్రతి పర్యటకున్ని ఆకట్టుకుంటున్న కొండలు ప్రకృతి భరితమైన అందాలు
- ప్రతినిత్యం ఖిల్లా ను సందర్శిస్తూ అక్కడే బెడ్ కాఫీ
- కొత్తదనానికి తెర లేపుతున్న యువత
- సర్వాంగ సుందరంగా పార్కు ప్రారంభం
- పార్కును తిలకించేందుకు వందలాదిగా ప్రజలు
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- ప్రత్యేక యాప్‌తో దేవరకొండ ఖిల్లా దుర్గం



**ప్రతినిత్యం దేవరకొండ ఖిల్లా సందర్శించడం గొప్ప విషయం**



**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రకృతి భరితమైన సుందర దృశ్యాలు సెలయేరులు అడుగడుగునా అద్భుత కట్టడాలు కాశ్మీరాన్ని తలపించే విధంగా మంచోళ్ళు కప్పి కొండ పర్వతాలు చూడడానికి రెండు కళ్ళు చాలా ఉన్నట్టుగా ఖిల్లా దుర్గం తెల్లవారుజామున దర్శనమిస్తుంది ఇది గమనించిన పట్టణానికి చెందిన కొందరు యువకులు ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు ఖిల్లా దుర్గాన్ని సందర్శిస్తూ అద్భుతమైన సుందర దృశ్య మాలికలను చిత్రాల రూపకంగా మొబైల్లో చిత్రీకరిస్తూ ప్రపంచానికి చాటుతున్నారు నిజంగా దేవరకొండ ఖిల్లా దుర్గం ప్రతి కట్టడం సర్వాంగ సుందరంగా అద్భుతంగా అబ్బురపరిచే విధంగా నిర్మితమై ఉన్నదని కొండ ప్రాంతాలలో కలిసి ఉన్న ఒకదాని వెనక ఒక గుట్ట రాళ్ళు మంచుతో కప్పబడి చూపర్లను ఆకట్టుకుంటున్నాయి . పర్యటక కేంద్రంగా మరింత అభివృద్ధి సాధించినట్లయితే దేవరకొండ ఖిల్లా పర్యటకులను మరింత ఆకర్షించేటటువంటి అవకాశం ఉందని పట్టణ ప్రజలు అంటున్నారు. పట్టణానికి చెందిన సిరందాసు ప్రవీణ్ అన్వేష్ రెడ్డి తదితరులు ప్రతినిత్యం ఖిల్లా ను సందర్శిస్తూ ఎన్నో అందాలను వెలికితీస్తున్నారు.

# అత్యాధునిక ఎలక్ట్రిక్ దక్షిణ మధ్య రైల్వే అధికారుల పర్యవేక్షణలో ట్రయల్ రన్







నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో జనవరి 21:

మెదక్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో దక్షిణ మధ్య రైల్వే విద్యుదీకరణతో రైల్వే వాహనాలను రామాయంపేట మండలం అక్కన్నపేట నుండి మెదక్ రైల్వే స్టేషన్ వరకు ఏర్పాటుచేసి దక్షిణ మధ్య రైల్వే అధికారుల పర్యవేక్షణలో ట్రయల్ రన్ మంగళవారం రోజు నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సుమారు 18 కిలోమీటర్ల మేరకు అత్యాధునిక ఎలక్ట్రిక్ రైల్వే వాహనాలను మెదక్ రైల్వే స్టేషన్ వరకు ఏర్పాటుచేసి ట్రయల్ రన్ చేశారు. భార తదేశంలో 94 శాతం విద్యుతీకరణతో రైల్వే లైన్లను ఏర్పాటు చేశామన్నారు. 6 శాతం మాత్రమే ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వారు తెలిపారు. ఇందులో 25 కే వి సోలార్లతో నడిపిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా అత్యవసరమైతే డీజిల్ సౌకర్యం కూడా ఉ ంటుందని వారు అన్నారు. భారతదేశంలో 1925 రైల్వే స్టేషన్‌లలో సెంట్రల్ గవర్నమెంట్ దక్షిణ మధ్య రైల్వే స్టేషన్ అధికా రుల పర్యవేక్షణలో నిర్వహించా మని అన్నారు. అలాగే హైదరాబాద్ డివిజనల్ లో 1004 కిలో మీటర్ల వరకు ఏర్పాటుచేసి నడుస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికా రులు, మెదక్ రైల్వే స్టేషన్ మేనేజర్ శైలేంద్ర కుమార్,రైల్వే సిబ్బందితో పాటు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎస్ పి డి సి ఎల్ తెలంగాణ కాంట్రాక్ట్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



దేవరకొండ నీలగిరి వార్త

ఎస్ పి డీసీఎల్ తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ క్యాలెండర్ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సం వత్సరంలో అన్ని శుభాలే జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎస్పీడీసీఎల్ కాంట్రాక్ట్స్ అసోసి యేషన్ దేవరకొండ నియోజకవర్గం లో విద్యుత్తు రంగంలో సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ డివిజన్ సెక్రెటరీ సంతోష్ నాయక్ జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి సైదులు కోర్ర పాండు రామకృష్ణ యాదయ్య కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలు

**ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ**

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అందరికీ ఇండ్లు రేషన్ కార్డులు**

**ఐదో వార్డులో ప్రారంభం ప్రారంభించిన వార్డు ప్రజా పాలన**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో ,ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హత కల్గిన వారి జాబితా ఆమోదించుకొనుట కొరకు గ్రామ సభ నిర్వహణ కార్యక్రమాన్ని స్థానిక నందీశ్వర్ నగర్ లోని కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది. ఈరోజు నుండి గ్రామాల్లో గ్రామ సభలు ,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖన్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,కౌన్సిలర్ వడ్త్య దేవేందర్ నాయక్,ఆర్డీవో రమణా రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ వార్డు ఆఫీసర్స్ నూనె జనార్ధన్, భయ్యా చంద్రశేఖర్, వాకిటి మల్లయ్య, ఇంజమూరి ఝాన్సీ, ఆర్పి గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట 17వ వార్డు చింతలచెరువు ప్రాథమిక పాఠశాల పక్కన మున్సిపల్ సాధారణ నిధులతో రెండు లక్షల రూపాయల వ్యయంతో నూతన డ్రైన్ నిర్మాణానికి వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ సమావేశంలో వార్డుకు సంబంధించి అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలియజేస్తూ అలాగే కాంట్రాక్టర్కు కూడా ఈ నూతన డ్రైన్ ను త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ డి సత్య రావు , మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, రేగట్టి సైదులు, మామిడి శెట్టి అంజయ్య రేగటి శంకరయ్య, పులిగుజ్జు సైదులు, ఇరగదిండ్ల వెంకన్న, శివరాత్రి శంకర్ మరియు తదితర పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ స్కీములు వర్తిస్తాయి అన్న సర్కారు

**ఎంపీడీవో లక్ష్మి, ఎమ్మార్వో కమలాకర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**



నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకీడు మండలంలో జాన్ పహాడ్ గ్రామం, బోత్తల పాలెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ప్రజాపాలన ఆరు గ్యారంటీల్లో భాగంగా మూడు పథకాలు జనవరి 26న ప్రారంభం అవుతున్న కారణంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసాకు అర్హులైన వారిని గుర్తించుటకు గ్రామ సభలు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమంలో జాన్ పహాడ్, బోత్తలపాలెం గ్రామాల్లో ఎంపీడీవో లక్ష్మి ఎమ్మార్వో కమలాకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఇప్పుడు విడుదల చేసిన జాబితాలో పేర్లు లేని దరఖాస్తుదారులందరూ విడివిడిగా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అర్హులైన వారికి ఆయా పథకాలు అందించబడతాయని రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వి బాబు వెంకటేశ్వర్లు ,ఎస్ కే సైదా, ఏ ఈ ఓ వెంకటేష్, రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 క్యాలెండర్ ఆవిష్కరణ



**2025లో ఉద్యోగస్తులు మరిన్ని పదోన్నతులు పొందాలి**

**విద్యుత్తు రంగానికి ఉద్యోగులకు పెద్దపీట**

**ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసి**

**క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా 11%హా%4 యూనియన్**

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్1104 యూనియన్ మరింత బలోపేతం కావలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఉద్యోగుల నూతన సంవత్సర 2025 క్యాలెండర్ను డైరీని మంగళవారం మార్కెట్ యాడ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఉద్యోగస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో సంఘం ముందుంటుందని తెలిపారు 2025లో ప్రతి ఉద్యోగి పదోన్నతులు పొందాలని ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు టీ జైపాల్ రెడ్డి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వన్పుల్ డివిజన్ అధ్యక్షులు ఎస్ సంజీవ రెడ్డి డివిజన్ నాయకులు యూనియన్ సభ్యులు పాల్గొనగా ఆర్టిజేన్స్ సమస్యలు స్పాట్ బిల్లు సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడం జరిగిందని జైపాల్ రెడ్డి తెలిపారు.

# బాల్య వివాహాలపై పాఠశాలలో అవగాహన




**బ్యాడ్ టచ్ గుడ్ టచ్ అవగాహన**

**బాల్యవివాహాలు రూపుమాపాలి**

**భేటీ బచావో బేటి పడావో**

**పాల్గొన్న సూపర్వైజర్ నేనావత్ రాధా**

**బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి**

**సూపర్వైజర్ నేనావత్ రాధా**

దేవరకొండ నీలగిరి వార్త

బాల్య వివాహాలను రూపుమాపాలని బాలికలు ఎంత చదివితే అంతా చదివించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత చదువుల వరకు ఉచితంగా విద్య అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నేనావత్ రాధా అన్నారు. మండల పరిధి లోని తాటి కోల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాలపై పిల్లలకు అవగాహన నిర్వహించడం జరిగింది. భేటీ బచావో బేటి పడావో లో గుడ్ టచ్ స్టేటస్ గురించి 8 ,9, తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటిపై సూపర్వైజర్ నేనావత్ రాదా మాట్లాడుతూ విద్యార్థిని దశలోనే వీటిపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు బాలికలకు చదువు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు స్కూల్ టీచర్లు అంగన్వాడీ టీచర్లు హాజరు అయినారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్ర పాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహొర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం ఉదయం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత, వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం ప్రమాదానికి ఎదురెళ్ల వద్దు

**ట్రాఫిక్ ఎస్సై సాయిరాం**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం అన్నారు. రోడ్డు భద్రత మసోత్సావాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్లో వాహన చోదకులకు అవగాహన కల్పించారు. నిబంధనల ఉల్లంఘనలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు. గత నెల రోజులుగా రాంగ్ డ్రైవింగ్ చేస్తున్న 150పైగా వాహనదారులపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముందుకెళ్లి యూటర్న్ తీసుకోవాలంటే సమయం వృథా అవుతుందనే ఆలోచన మంచిది కాదని సూచించారు. కొందరు రాంగ్ రూట్ లో వాహనాలకు ఎదురెళ్లి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారని , ఒక్కరికి ఆదర్శంగా ఉండాలే తప్ప రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది, వాహన చోదుకులు ఉన్నారు.

# సంక్రాంతి పండుగ ఉత్సవాలకు సహకరించిన దాతలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

**అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు కత్తి శ్రీను**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 21



మునగాల: మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ప్రతి సంవత్సరం మన మందరం కలిసి ఘనంగా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగకు ఈ సం వత్సరం కూడా సహకరించిన ఎస్సీ కాలనీ ప్రజలకు, ఆర్థిక సహకారాన్ని అందించిన ఎస్సీ కాలనీ ఉద్యోగస్తులకు, కాలనీవాసులకు గ్రామప్రజలకు యువతకు ప్రతిఒక్కరికి పేరు పేరునాహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను,అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు: పగడాల మునేందర్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీసభ్యులు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా వారు ఓ ప్రకటనలో కోరారు.

# బాలానందం పుస్తక ఆవిష్కరణ

**నేటి సమాజంలో పుస్తకాలు ఆవిష్కరించడం గొప్ప విషయం**

**బాలానందం పుస్తకం అద్భుతం**

**పుస్తక పాఠకులను ప్రోత్సహించాలి**

**తెలంగాణలో కవులు కళాకారులకు కొదవలేదు**

**మరిన్ని పుస్తకాలు రచించాలి**

**మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషం గా ఉంది**

**ప్రతి వ్యక్తిలో ఏదో తెలియని గొప్ప కళ దాగి ఉంటుంది**

**పుస్తక రూపంలో సలికినేని జీవ రూపొందించడం అభినందనీయం**

**పుస్తకాన్ని చదివాను ఎమ్మెల్యే దేవరకొండ బాలునాయక్**



దేవరకొండ నీలగిరి వార్త

ప్రపంచానికి పుస్తకం దిక్సూచిగా మారిందని నేటి కంప్యూటర్ యుగంలో సైతం పుస్తకాలను రచించి ఆవిష్కరించడం గొప్ప విషయం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో మంగళవారం జీవ రచించిన బాలానందం పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ సెల్ఫోన్ గూగుల్ తో చాటింగ్ కు సమయాన్ని కేటాయించే నేటి రోజుల్లో ఒక మంచి పుస్తకాన్ని గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి కవిత రూపంలో బాలానందం అనే పుస్తకాన్ని రచించి తనతో ఆవిష్కరించుకోవడం మర్చిపోలేని విషయమని తెలిపారు. ఏది ఏమైనా సలికినేని జీవ గొప్ప రచయితగా చూస్తున్నానని ఇలాంటి రచయితలకు తప్పకుండా తన ప్రోత్సహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పర్చ వాసుదేవరావు, తో పాటు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, ఎక్స్ కౌన్సిలర్ మహమ్మద్ యూనుస్,లక్ష్మీనారాయణ, కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజకి నిండు ప్రాణం బలి

హైమద్ గూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్



పతంగులు ఎగరేయడానికి వాడే చైనా మాంజ పై నిషేధం ఉన్నా పోలీసుల కళ్లుగప్పి అమ్మడం వల్ల ఒక నిండు ప్రాణం బలైంది. అంబర్పేట్ కి చెందిన ఎండి. ఖదీర్ ,నైరా బేగం దంపతులకు 2009 లో రాజీవ్ గృహకల్పలో 8వ బ్లాక్ లో ఇల్లు మంజూరు అయింది.2010 నుంచి వారు రాజీవ్ గృహల్పలో నివాసం ఉంటున్నారు వారి కుమారుడు ఎం.డి. వాజిద్ అహ్మద్ గూడ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీగా, అలాగే అహ్మద్ గూడ లో మజీద్ కి అధ్యక్షుడిగా ఉన్నారు.గత బుధవారం 15వ తేదిన జహంగీర్ పిర్ దర్గాకి వెళ్ళే క్రమంలో బంధువులందరినీ డిసిఎంలో ఎక్కించి వాజిద్ అతని స్నేహితుడు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ దిగే క్రమంలో చైనా మాంజ మెడకి చుట్టుకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే స్పందించిన స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు, అలాగే ఈ మాంజ తయారీదారుల పై అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకున్నారు .

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదాల సంఘం 2025 రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి, నీలగిరి వార్త

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని బుమన్న యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ఎంపి ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలక చైర్మన్లు చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించలని వినతి పత్రం ఇస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారుల ఎంపికకే గ్రామ సభలు: హాజరైన ఆర్డీవో ఎల్ సూర్యనారాయణ

## గ్రామ సభల్లో 318 దరఖాస్తుల స్వీకరణ

## ఆరుగ్రామసభల్లో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి అధికారులు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జనవరి 21:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి బి శిరీష అన్నారు, మంగళవారం నుండి ఈనెల 24 వరకు మండలంలోని 22 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం కోసం షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు మొ దటి రోజు మండలంలోని 6 గ్రామాలైన నారాయణ గూడెం, విజయ రాఘవపురం, నేలమర్రి, ఆకుపాముల, కోదండ రామపురం, ఈదులవాగు తండ, గ్రామా ల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సంక్షేమ పథకాలు అందుకునేందుకు అర్హులైన వారిని గుర్తించేం దుకు గ్రామసభలు నిర్వహించగా ఆరు గ్రామాల్లోని గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు ఈనాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి తమ పేర్లు నమోదు కానీ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు 260 మంది నూతనంగా దరఖా స్తులను అందించగా వీటిని అధికారులు స్వీకరించారు, ఇందులో రైతు భరోసా కు 3, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 318, రేషన్ కార్డులకు 176,ఇందిరమ్మ ఇండ్లకు266, మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులుతెలిపారు, గ్రామ సభల్లో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బి ప్రవీణ్ కుమార్,ఆధ్వర్యంలో పోలీసులుబందబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఏవో బుంగ రాజు, ఏంపీఓ దార శ్రీనివాస్, ఏఈ వసంత,ఏపిఎం నాగేల్లి నాగేష్, ఆర్ఐలు నాపరాజు రామారావు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు: కాలే సామెల్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 21

మునగాల:మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో,మన ప్రియతమానాయకులు రాష్ట్ర మంత్రివర్యులు %ు% కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్,పద్మావతి, మంజూరు చేసిన ఎన్ఆర్ఈజిఎస్ నిధులనుండి 8లక్షలు మంజూరు చేసిన సీసీ రోడ్ శంకుస్థాపన చేసిన మండలకాంగ్రెస్ పార్టీ ఉపాదక్షులు, కాలే సామేలు, ఈకార్యక్రమంలో, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, రాంరెడ్డి, ఇంద్రా రెడ్డి, సైదులు,రాంబాబు, కోటేశ్,నాగుల్ పాషా గోదాటి వెంకన్న, చేగొండి శ్రీనివాస్,యూసఫ్ పాషా, వెంకటేశ్వర్లు, మరియు గ్రామస్థులు, పాల్గొన్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

## అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు
## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

**రైతు భరోసా**

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుం దని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

ప్రజాపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**నూతన రేషన్ కార్డులు**

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**ఇందిరమ్మ ఇల్లులు**

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభలో దరఖాస్తులు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోయినా,ఏమైనా



అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.

నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలి

## అందరూ కలిసిమెలిసి జీవించడం సూర్యాపేట సంస్కృతి
## సూర్యాపేట పోరాటాల పురిటిగడ్డ ఇక్కడ వ్యాపారులు ఉద్యమాలలో పాల్గొని తిరుగుబాటు చేసిన చరిత్ర ఉంది





నీలగిరి వార్త, సూర్యాపేట:-

అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని, సూర్యాపేట పట్టణంలో శాంతియుత వాతావరణంలో ఇప్పటి మాదిరిగానే ప్రజలు ముమ్ముందు కూడ అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పోరాటాల గడ్డ అని, ఇక్కడ వ్యాపారులు కూడ పోరాటాలలో పాల్గొన్న చరిత్ర వుందని, ఆ చైతన్యంతోనే దళిత మహిళను మున్సిపల్ చైర్మన్‌గా నియమించామని అన్నారు. గతంలో సద్దల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా నిర్మాణం చేసుకున్నామని, పుల్లారెడ్డి చెరువు వద్ద పనులు పూర్తి కాలేదని, అలాగే నల్లచెరువు వద్ద కూడ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేయడానికి సూర్యాపేట ఎమ్మెల్యే గా తనవంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే మున్సిపాలిటీ కి జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని, ఇదే స్పూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు.

**వాడివేడిగా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం**

పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరా ను మెరుగు పరచాలని, పేదలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, అనేక మార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఫ్లోర్ లీడర్ లు కాంగ్రెస్ పార్టీ కక్కిరేణి శ్రీనివాస్, బిజెపి పలస మహాలక్ష్మి కౌన్సిలర్ లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించు కోవడం జరిగింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత విదేశీ సిగరెట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ బీడీ పరిశ్రమను కుంటు పడేసారని ఆకు మీద తంబాకు మీద బీడీ కట్టల మీద జిఎస్టి వేసి బీడీ పరిశ్రమను కోలుకోకుండా చేశారు గత ప్రభుత్వం వేములవాడ కమాన్ వద్ద బీడీ కార్మికుల కోసం హాస్పిటల్ కట్టి స్కూల్ గా మార్చారని తంగాళ్లపల్లి లో బీడీ కార్మికులకు హాస్పిటల్ నిర్మిస్తామని శంకుస్థాపన చేసారేకాని నిర్మాణం చేయలేదని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు అనారోగ్యాల దృశ్యా తక్షణమే హాస్పిటల్ నిర్మించాలని కార్మికులకు ఈపిఎఫ్ ఓ ద్వారా కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు బీడీ సంగం జిల్లా అధ్యక్షురాలు కెవి అనసూర్య ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎల్ల దేవరాజు గాజుల పోశెట్టి ధర గంగవ్వ పుష్పలత రస్మిక సుల్తానా రైసా సుల్తానా సోఫియా తదితర బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# 58 రోజులు చదివితే విజయం తథ్యం




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

58 రోజులు అంకితభావంతో చదివితే పదో తరగతి పరీక్షల్లో విజయం తథ్యమని దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాస్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో పరీక్షల సన్నద్ధతపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గణనీయమైన సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు వారు మాట్లాడుతూ మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ఈ రెండు నెలలు విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని, ఇంటి వద్ద పిల్లల చదువుకునే వసతులు మరియు సౌకర్యాలు కల్పించాలని కోరడమైనది. ముఖ్యంగా ఈ రెండు నెలలు సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, ఉదయాన్నే నిద్రలేపాలని, ప్రతిరోజూ ఉపాధ్యాయులు ఉదయమే ఫోన్ చేసి విద్యార్థులు చదువుతున్నారో లేదో తెల్సుకుంటారని తెలియచేసారు. విద్యార్థుల ప్రగతిని గురించి తల్లిదండ్రులతో చర్చించటమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకమర్రి శ్రీనివాసు, %ూ%.రమణ, %ూ%. కృష్ణ, బొర్రయ్య, స్వామి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పసుల రామ్మూర్తిపై ఫిర్యాదుచేసిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు

## తక్షణమే అరెస్టు చేయాలి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 21

మునగాల:మండలకేంద్రంలోని స్థానికపోలీస్ స్టేషన్‌లో, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్యమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మహాజననేత మందకృష్ణ మాదిగని రాళ్లతో కొట్టిచంపేస్తారని, మాట్లాడిన మాలమహానాడుజాతీయఅధ్యక్షులుపసుల రామ్మూర్తిని వెంటనే అరెస్టుచేయాలని ఆయన మీద చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ కు,పిటిషన్ ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయ కులు, ఈ కార్యక్రమంలో, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగలు హాజరై మాట్లాడుతూ, మాజాతినాయకుడుసామాజిక న్యాయ స్ఫూర్తిప్రదాత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ,గారిని ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగితే జనంరాళ్లతో కొట్టి చంపుతామని సంఘ బహిష్కరణ చేయాలని చంపుతామనిబెదిరించినారు, ప్రెస్ మీట్‌లో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసులరామ్మూర్తి,మాలమహానాడురాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, పై అత్యాయతనం కేసు తక్షణ నమోదు చేసి ఇరువురిని వెంటనే అరెస్టు చేయాలని, ఎమ్మార్పీఎస్ పక్షాన స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్,గారికి పిటిషన్ ఇవ్వడం జరిగిందని, వారుతెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల సంఘం పోరాటసమితి జిల్లాఅధికారప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ,మాజీమండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లుమాదిగ,ఎమ్మార్పీఎస్ బారాకత్ గూడెం,గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్యమాదిగ,నేలమర్రి గ్రామశాఖఅధ్యక్షులు మొలుగూరి శ్రీకాంత్ మాదిగ, మొలుగూరి ప్రదీప్, మేరీగ ముత్తయ్య,మేరిగ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసి వ్యక్తి మృతికి కారణమైన నలుగురు నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్




వేములవాడ పట్టణంలో సంక్రాంతి పండుగ రోజున భగవంతురావునగర్ లో ఏస్కూరి రాజేందర్ దుర్గం శంకరయ్య అను వారిని మద్యం మత్తులో వేములవాడ పట్టణానికి చెందిన కోగిల నగేష్ గుగులోతు రాకేష్ ఎడెల్లి హర్షక్ మరియు వంగల మంజునాథ్ విచక్షణా రహితంగా దాడి చేయగా ఏస్కూరి రాజేందర్ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 18వ తేదీన మృతి చెందాడు ఇట్టి కేసులో నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది అదేవిధంగా వేములవాడ పట్టణంలో రాత్రి సమయంలో అనవసరంగా రోడ్లపై తిరిగే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వీరప్రసాద్ తెలిపారు.

# వేములవాడ రాజన్న క్షేత్రంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు

### సంగీత ప్రియులని ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగవ రోజు భారతి నాగరాణి శ్రీరాంభట్టర్ వేర్వేరుగా తమ హరికథతో భక్తులను ఆకట్టుకున్నారు. శ్రీమతి శికామణి భాగవతారిణి హరికథ, ఏం రాఘవేంద్ర తబలా సోలో కచేరి జయప్రద రామ్మూర్తి పిల్లనగ్రోవి సోలో కచేరి విష్ణుభట్ల సిస్టర్స్ శాస్త్రీయ సంగీత కచేరిని నిర్వహించారు కాకతీయ కళాక్షేత్రం వెంపటి శ్రావణి కూచిపూడి ప్రదర్శన సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది రాజన్న సన్నిధిలో సంగీత కచేరిని చాలా బాగుంది అన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్‌కు పాలాభిషేకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ లో పనిచేసే కార్మికులకు ఈ.పీ.ఎఫ్ లు, ఈ.ఎస్.ఐ లు, అలాగే జీతాలు ఇచ్చారని, అందరికీ సమాన జీతం చేశారని సి.ఐ.టి.యు మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనర్సు జిల్లా కార్యదర్శి మహబూబ్ మాట్లాడుతూ వారం రోజుల క్రితమే, చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి స్పందించి సుమారు నాలుగు సంవత్సరాల నుంచి బకాయిపడ్డ ఇపిఎఫ్, ఇఎస్ఐ లు, అందరికీ మూడు నెలల జీతం ఇవ్వడం జరిగింది. అలాగే పాత కొత్త తేడా లేకుండా అందరికీ సమాన జీతం చేశారు. అలాగే మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కాత్రియాల ప్రభు, దీపక్, దీవెనమ్మ, శివ రాజవ్వ, భూలక్ష్మి, ఎల్లవ్వతో కార్మికులందరూ పాల్గొన్నారు.

# మీ సేవలో, జిరాక్స్‌లో పైసా వసూల్

### కాగితంపై కాసుల వర్షం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

బూర్గంపాడు మండలం సారపాకలో పేదలు పెట్టుకునే ఆహార భద్రత అప్లికేషన్ పై వసూళ్లు సింగిల్ పేపరుకు 5 రూ మీ సేవలో జిరాక్స్ సెంటర్లో 10 రూపాయలు . చేతివాటం చూపిస్తున్న మీసేవ కేంద్రాలు జిరాక్స్ సెంటర్లు. వందల మంది ఆహార భద్రత కార్డుల కొరకు 100రోజుల ఉపాధి హామీ అప్లికేషన్లు కొనేటందుకు జిరాక్స్ సెంటర్ల వైపు మీ సేవల వైపు పరుగులు తీస్తున్న నిరుపేదలు ఇదే అదునుగా వసూళ్లు చేస్తున్న మీసేవ జిరాక్స్ సెంటర్లు మండల అధికారులు చొరవ తీసుకొని పేదలకు 1 రూ లేదా 2 రూపాయలకే అప్లికేషన్లు ఇచ్చేలా చూడాలని కోరుకుంటున్న నిరుపేద ప్రజలు...

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. వేలేరు మండలం పీచర, వాయిలికుంట తండా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, యువకులు సుమారు 60మంది ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టులోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపెందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ఏకైక ధ్యేయంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. జనవరి 26నుండి అమలు కానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందిస్తానని హామీ ఇచ్చారు. నేటి నుండి జరుగుతున్న గ్రామ సభలలో ప్రతీ ఒక్కరూ పాల్గొని నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా భాగస్వాములు కావాలని సూచించారు. వేలేరు మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి

### అప్రమత్తతే ఆయుధం..

### జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ వెల్లడి. మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపినారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల కామారెడ్డి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు.

విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్ల గొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలుప్పారు. తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి గానీ, కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్‌లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

# రసాబాసగా రఘునాధపాలెంలో గ్రామసభ

### అర్హులైన వారికి రేషన్ కార్డు రాలేదని ఆందోళన

### రహస్యంగా ఇందిరమ్మ గ్రామ కమిటీలు వేశారంటూ అధికారులను నిలదీసిన గ్రామస్తులు





తిరుమలాయపాలెం/ జనవరి 21/నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (4) పథకాలలో అమలులో భాగంగా రఘునాధపాలెం లో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసబసాగా మారింది. ముందుగా స్పెషల్ ఆఫీసర్ సూర్య నారాయణ పథకాల ముఖ్య ఉద్దేశం, అర్హతకు కావలసిన అంశాల గురించి వివరించారు. అనంతరం రేషన్ కార్డులు జాబితాను పంచాయతీ కార్యదర్శి చదివి వినిపించారు. గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అర్హులైన వారికి ఇవ్వకుండా కొత్తవారికి ఎట్లా ఇస్తారు అని లబ్ది దారులు అధికారులను నిలదీశారు. వెంటనే స్పెషల్ ఆఫీసర్ కలుగజేసుకొని మరల దరఖాస్తు చేసుకోండి ఖచ్చితంగా అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు. ఏకపక్షంగా ఇందిరమ్మ గ్రామా కమిటీలు రహస్యంగా వేశారంటూ గతంలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన వారికే మరల కేటాయించారంటూ అధికారులకు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమి ఉన్న కుటుంబాలకు అనర్హులైన వారికి కేటాయించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. పాతవారికి అవకాశం కల్పించి పరిశీలన చేసి కొత్త జాబితా విడుదల చేయాలని అధికారులను యువకులు కోరారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎస్సై, ఏఈఓ, ఆర్ ఐ, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ గ్రామ కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు.

ఈ సభా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించిన ముసాయిదాను కలెక్టర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చదివి వినిపించారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా ను గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత అర్హుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించిన తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరంకొనసాగుతుంద న్నారు. ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయ పడాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎల్పీవో గంగ భవాని, ఇంచార్జ్ ఎంపిడీవో కరుణాకర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీం పాషా, ఏపీవో విజయలక్ష్మి, పాల్గొన్నారు.

# శంకుస్థాపన సభలో నిధుల కేటాయింపులో రాజకీయాకు తావియ్యను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో:

కొత్తగూడెం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు ఖమ్మం అదనపు కలెక్టర్ పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి. డిఈ రవి కుమార్. కౌన్సిలర్ల. కంచర్ల జమలయ్య. బోయిన వియకుమార్. అనిల్. పరమేష్ యాదవ్ లక్ష్మణ్ నేరెళ్ల సమైక్య కోలాపూర్ ధర్మరాజు కే సుజాత బీమా శ్రీవల్లి సల్లికంటే శ్రీనివాస్ జి వీరస్వామి కందుల భాస్కర్ మునిగడప వెంకటేశ్వర్ రావు పిడుగు శ్రీనివాస్ మొండెత్తుల శ్రీనివాస్ విజయ్ పద్మ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు యూసుఫ్ ఫహీమా తదితరులు పాల్గొన్నారు.

# పేలిన ట్రాన్స్‌ఫార్మర్.. సబ్‌స్టేషన్ దగ్ధం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రహదారిలో రాజీవ్ పార్క్ పక్కన ఉన్న 33/11 సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు పేలింది. సబ్‌స్టేషన్ రోడ్డు పక్కనే ఉండడంతో వాహనదారులు ఉలిక్కిపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఒకవైపు రోడ్డును మూసివేశారు. సబ్ స్టేషన్‌కు అరకిలోమీటర్ మేర ఎవరినీ వెళ్లనివ్వలేదు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆయిల్ వస్తూ.. మంటలు ఎగిసి పడుతుండడంతో ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. సబ్‌స్టేషన్ పక్కనే రైస్‌మిల్ ఉండడంతో మంటలు అంటుకోకుండా ఫైర్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# భద్రాచలం నూతన సిఐగా బరపాటి రమేష్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం సీఐగా విధులు నిర్వహిస్తున్న సంజీవరావు హైదరాబాద్ బదిలీ. నూతన సీఐగా బరపాటి రమేష్ ను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి అని వినతి పత్రం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి 21 :

ఖమ్మం నగరం శివాయ గూడెం పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వేనెంబర్ 2009 లో ప్రభుత్వం ఇల్లు ఇళ్ల స్థలాల కొరకై పేద ప్రజలకి ఖమ్మం నియోజకవర్గం 2500 ఇళ్ల జాగాలను 75 చదరపు గజాల ఇళ్ల స్థలాలని కేటాయించడం జరిగింది. ఈరోజు సిపిఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నగర పాలక సీసీ కార్యాలయంలో కమిషనర్ గారి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ జాగాలకి సంబంధించి ప్రతి ఒక్క స్థలానికి ఐదు లక్షల లోన్లు కూడా ఇవ్వాలని కోరుతున్నాము. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నెంబర్ ఎంఎ జబ్బార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లోన్లు మంజూరు చేసి అక్కడ స్థానికంగా రోడ్లు డ్రైనేజీ మంచినీళ్ల సౌకర్యం కరెంటు మీటర్లు ఏర్పాటు చేసి ప్రజలకి న్యాయం చేయగలరని మాట్లాడుతూ చెప్పారు. సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులమీరా మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడైనా దీని మీద దృష్టి సాధించి ప్రజలకి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజల్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాము లేనియెడల ప్రజా పోరాటాలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి , నాగిశెట్టి యాదగిరి, కూరపాటి శ్రీను, గట్టుగిరి, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు బేగం, దాసరి నాగేశ్వరరావు, ధనాలకోట రవికుమార్, ఎస్కే కాసిం గారు తదితరులు పాల్గొన్నారు..

